తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
5 ఆగస్టు 2025

పేజీలు : 08

## ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు

# ప్రజలు వినియోగించుకోవాలి

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు ,నాణ్యమైన విద్యాబోధన
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4 (జనంసాక్షి)** : ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన



మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం, త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యాంశాలుబోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితంపై స్పందించిన అధికారులు

- తాగునీరు కలుషితం ఇలా.. మరి తాగేది ఎలా....! అనే కథనానికి స్పందన
- సమస్యను పరిష్కరించిన పంచాయతీరాజ్ అధికారులు



వార్త మెయిన్ 7లో

# గోడ కూలి కార్మికుడు మృతి

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్ట్ 4 (జనంసాక్షి)** : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ లో ఓ భవనం మరమ్మతులో భాగంగా నిర్మాణ పనులు కొనసాగిస్తుండగా గోడ కూలి కార్మికుడు మృతి చెందారు. కొమురం భీం జిల్లా బెజ్జూరు మండలానికి చెందిన లచ్చయ్య అనే కార్మికుడు భవన మరమ్మత్తు పనులు చేస్తుండగా గోడ కూలి మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ముత్యాల లింగయ్య ప్రథమ వర్ధంతి

- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్

టేకుమట్ల ఆగస్టు 04 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్ వి గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతమైన మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాయకులు టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 04 జనం సాక్షి):** గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికలాంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు.

గార్ల మండలం బాలాజీ తండా లో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల కోరారు గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి



చెందిన భూక్య రాందాస్ 2020 సంవత్సరంలో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయమని ఇంత వరకు నష్ట పరిహారం డబ్బులు రాలేదని తమ చుట్టు ప్రక్కల రైతులకు అందరికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు గార్ల మండలం మద్రిగూడానికి చెందిన బానోత్ నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (130) దరఖాస్తులను సత్వర చర్యలకై సంబందిత అధికారులను ఆదేశించారు

గ్రీవెన్స్ లో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఎ మధుసూదన రాజు డి.హెచ్.ఎస్.ఓ మరియన్న డి.డి గ్రౌండ్ వాటర్ సురేష్ మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డి.డబ్ల్యు.ఓ శిరీష, బి.సి ఎస్.సి మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి శ్రీనివాస రావు పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీ మన్నారాయణ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల ఎల్.డి.ఎం రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ భూ భారతి జిల్లా కోఆర్డినేటర్ సురేష్ పలు మండలాల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

## తమ్మళ్ళ సమ్మన్నకు నివాళులర్పించిన ఐజేయు నాయకులు



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 04(జనంసాక్షి):** జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపూర్‌కు చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ తమ్మళ్ళ సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర, జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు సంఘ నాయకులు గాడిపల్లి మధు, ఎమ్డీ షఫీ అహ్మద్, చిదురాల వాసుదేవ్, గంపల శివకుమార్‌లు, సమ్మయ్య గుండెపోటుతో మరణించడం పాత్రికేయ రంగానికి తీరని లోటని, వృత్తికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని ఘన నివాళ్ళుర్పించారు.సమ్మయ్య కుటుంబానికి సంఘం తోడుంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యానిచ్చారు.ఈ కార్యక్రమంలో నవతెలంగాణా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ దయాసాగర్, ములుగు జిల్లా డీపీఆర్వో ఎమ్డీ రఫీక్, జర్నలిస్టులు ఇర్సవడ్ల బిక్షపతి, జూపాక కృష్ణ, దామోదర్ గౌడ్, సంజవ్, లక్ష్మణ్, రమేష్, పురుషోత్తం, శ్రీకాంత్ రెడ్డి, సంపత్, పాల్గొన్నారు.

## పేద ప్రజలకు న్యాయం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 04 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల పేద ప్రజలకు న్యాయం చేస్తున్నారని కడియం యువసేన అధ్యక్షుడు భాస్కుల సమ్మయ్య అన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్‌లో గసోమవారం ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో రంగు రజితకు చెందిన ఇందిరమ్మ ఇళ్లుకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాస్కుల సమ్మయ్య మాట్లాడుతూ గత 11ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ మని అన్నారు. ఇంకా ఇండ్లురానివారు ఉంటే విడత లవారీగా కడియం శ్రీహరి నాయకత్వంలో ఇండ్లు రావడం జరుగుతుందని అన్నారు. రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీచేస్తున్నట్లు వివరించారు. అన్ని వర్గాల పేదలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రంగుకుమార్, నీల లచ్చన్న పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి




**భీమదేవరపల్లి:ఆగస్టు04(జనంసాక్షి):** వంగర గ్రామంలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది.భీమదేవపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన మర్రి ఓదెలు (55) ఆదివారం చెరువులో మునిగి మృతి చెందినట్టు వంగర ఎస్సై దివ్య తెలిపిన.వివరాలు ఇలా ఉన్నాయి.ఓదెలు తన కుటుంబ సభ్యులతో సమీప బంధువు మర్రి ఎల్లమ్మ దశదినకర్మ సందర్భంగా గ్రామ శివారులోని చెరువు వద్ద పిండ ప్రదానం చేశారు.అనంతరం కులస్తులతో కలిసి చెరువులో స్నానం చేయడానికి వెళ్లిన ఆయన మాత్రం తిరిగి ఇంటికి రాలేదు.దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు,గ్రామస్థులు ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు.సోమవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లిన గ్రామస్తులు ఓదెలు మృతదేహాన్ని నీటిపై తేలియాడుతూ ఉండటాన్ని గమనించారు.అప్పటికే ఓదేలు మృతి చెంది ఉన్నాడు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- **తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**భీమదేవరపల్లి(ఎల్కతుర్తి )ఆగస్టు 04 (జనంసాక్షి):** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరించారు.ఈ సందర్భంగా సభా వేదిక పై విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా ఈ దేశంలో అణగారి వర్గాలను ఆధిపత్య పెత్తందారి వ్యవస్థ వెనక్కి నటి వేయబడి న రోజుల నుండి,అంటరానితనాన్ని స్వయంగా అంబేద్కర్ అనుభవించి దాని నిర్మూలనకై పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.ప్రపంచ చరిత్రలోనే భారతదేశంలో గొప్ప రాజ్యాంగాన్ని అభివర్ణించారు.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెల పద్దెనిమిది రోజులు,శ్రమించి భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. నాటినుండి నేటి వరకు కూడా భారత రాజ్యాంగంలో పొందుపర్చిన అన్ని విధాలైనటువంటి చట్టాలు ఉన్నప్పటికీ కూడా ఇంక నిమ్న వర్గాల జాతులపై వివక్ష ఉందని ఆవేశాన్ని వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఫలాలను అనుభవిస్తు ఉన్నతమైన స్థాయిలో ఉన్నవారు,సిద్ధాంతాన్ని మరిచిపోయి,ఉంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు .రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించిన వారు కూడా అంబేద్క ర్ జయంతి ,వర్ధంతి కార్యక్రమాలకు రాలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి నటువంటి అంబేద్కర్ వాదులకు గ్రామ ప్రజలందరికీ కూడా ప్రత్యేకమైనటువంటి



జై భీములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ సభాధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్, విగ్ర ఆవిష్కరణ కమిటీ గ్రామ శాఖ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు మేకల చేరాలు,రాష్ట్ర కార్యదర్శులు తొందర ఎల్లన్న,కండె సుధాకర్ ,ఎల్కతుర్తి మాజీ ఎంపిపి మేకల స్వప్న,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె మహేందర్,రాష్ట్ర అధికార ప్రతినిధి తుమ్మల సదానందం, జిల్లా కన్వీనర్ సాతూరి రాజమౌళి,జిల్లా మాజీ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేక రమేష్, బీసీ ఉద్యమ నాయకులు వేముల జగదీష్, అంబేద్కర్ సంఘం మండల నాయకులు ఎర్ర కార్తీక్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కదారి జయపాల్,ప్రసాద్, వెంకన్న,స్థానిక మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, తంగళ్ళ పల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కళాకారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే బిజెపి లక్ష్యం

- **కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు**

**చిట్యాల ఆగస్టు4(జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధే బిజెపి లక్ష్యమని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలుసాని తిరుపతిరావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతిరావు పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు .పేద ప్రజల కోసం ముద్ర లోన్లు, ఇంటింటికి ఎల్ఈడి బల్బుల సౌకర్యం సులభతరంగా ఉండాలని, ఐదు వందే భారత్ రైలు, యువతకు ఉద్యోగ కల్పన అదేవిధంగా మహిళలకు ఉజ్వల యోజన, గ్యాస్ లు సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటి, రామగుండం యూరియా ఫ్యాక్టరీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రానికి కొన్ని వందల కోట్ల విడుదల చేయడం జరిగింది. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మన మద్దతుగా నిలబడి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి మద్దతు తెలిపాలని కోరారు .అధికారంలో రావడానికి కాంగ్రెస్ పార్టీ బూటక హామీలతోని దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు నోచుకోలేని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి కూడా ఇంతవరకు సరిగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తా ఉన్నది కావున ప్రజలందరూ వచ్చే స్థానిక



సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకులు సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, సుద్దాల వెంకటరాజ వీరు, సుదగాని శ్రీనివాస్ ,నల్ల శ్రీనివాస్ రెడ్డి,మైదం శ్రీకాంత్, గోపగాని స్వామి, మార్తా అశోక్ ,అనుప మహేష్, గోపగాని రాజు, మాదారపు రాజు ,రాజేష్, చెన్నవేని సంపత్, కదం రాజు, కేంసారపు ప్రభాకర్, ఆ వంచ రాజు, తీగల వంశీ,, అశోక్ చారి, శివారెడ్డి, చింతల రాజేందర్ , వివేక్, తొట్ల మహేష్, జంజర్ల కుమార్, కల్వచర్ల కిషోర్, పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీతో పునర్జన్మ

- **ఆరోగ్య మిత్ర రాజమౌళి**

**చిట్యాల, ఆగస్టు 4(జనంసాక్షి):** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు దారిద్ర రేఖకు దిగువన గల కుటుంబాలకు సంజీవని లాంటిదని మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమిత్ర గుర్రపు రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండలంలోని ఒడితల గ్రామంలోని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గుండె ఆపరేషన్ చేయించుకున్న రోగిని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారుల ఆదేశాల మేరకు కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒడితల గ్రామానికి చెందిన చింతల సుధాకర్ (42) గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ గత నెలలో తనకు గల రేషన్ కార్డు ఆధార్ కార్డు ను తీసుకొని వరంగల్ పట్టణంలో హంటర్ రోడ్ లో గల మెడికవర్ హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పటల్ వైద్యులు పరీక్షించి ఆయనకు గల గుండె సంబంధిత వ్యాధి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద కవర్ అవుతుందని తెలిపి ఆయనకు ఉచితంగా లక్షలు విలువ చేసే గుండె ఆపరేషన్ బైపాస్ సర్జరీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రోగి చింతల సుధాకర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల పునర్జన్మ పొందానని నా వద్ద ఆపరేషన్ కోసం హాస్పటల్ వారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు ఉచిత భోజనం వసతి కల్పించారని, అలాగే బస్సు చార్జీలు కూడా ఇచ్చారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకమే లేకుంటే నేను గుండెకు పెద్ద ఆపరేషన్ చేయించుకోలేక ఇబ్బందులు పడే వాడినని ఈ పాటికి ఈ లోకానికి దూరం అయ్యే వాడినని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకం మాలాంటి పేదోళ్లకు పునర్జన్మణిస్తుంది అని రోగి సుధాకర్ తెలిపారు. నా ప్రాణాలను కాపాడిన ఆరోగ్యశ్రీ జిల్లా అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.తెల్ల రేషన్ కార్డు గల పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు బిపిఎల్ కుటుంబాలకు విపత్కర ఆరోగ్య అవసరాలను తీర్చడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంతగానో సహాయపడుతుందని ఆరోగ్య మిత్ర



రాజమౌళి తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు నాణ్యమైన వైద్య సంరక్షణను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యమని చికిత్స కోసం ఆసుపత్రిలో చేరడం శస్త్ర చికిత్సలు మరియు చికిత్సలను ఆరోగ్య శ్రీ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఉచితంగానే అందిస్తు ందని దీంతో అనేక మందికి పునర్జన్మ లభిస్తుందని ఆరోగ్య మిత్ర గుర్రపు రాజమౌ ళి పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- **తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి**

**గణపురం, ఆగస్టు04(జనంసాక్షి):** మండలంలో కేంద్రంలో మహా సంపర్క అభియాన్ లో భాగంగా (ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు) కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ముందుగా కోటగుళ్లు లోని భవాని సహిత గన పేశ్వరాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నఅనంతరం కార్యక్రమం ప్రారంభించింది ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ వేయడం జరిగింది. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూఇంటింటికీ బీజేపీ – ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణఅని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది మోడీ గారు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారుఅని కీర్తి రెడ్డి అన్నారు. ఉజ్వలా యోజన – గ్యాస్ కనెక్షన్ల ద్వారా లక్షలాది మహిళలు వంటగదిలో పొగలు లేకుండా జీవించగలుగుతున్నారు. ఆయుష్మాన్ భారత్ – రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే జాతీయ ఆరోగ్య పథకం ద్వారా పేదలకు ఒక వరంస్వచ్ఛ భారత్ మిషన్ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇచ్చారని,పిఎం కిసాన్ – రైతులకు ప్రతి ఏడాది రూ.6,000 నేరుగా ఖాతాల్లో జమ చేయబడుతోందని,ఇంటర్నెట్ కనెక్షన్, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా వేగంగా కొనసాగు



తోందని ఆమె అన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో అనివార్యంగా ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ తీసుకున్న సమర్థవంతమైన నిర్ణయాలు. కాంగ్రెస్ గారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తే, మోదీ గారు గ్యారంటీతో అమలు చేసి న్యాయం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధి లోపం, హామీల విఫలం వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపో యారని ఆమె ఒక ప్రకటన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్, సీనియర్ నాయకులు సోమ దామోదర్ ,పున్నమి చందర్, మల్లన్న, రాణి, మేకల సమ్మయ్య,గుండా సంపత్, మండల ఉపాధ్యక్షులుమాదాసు మొగిలి, కుక్కముడి రమేష్, బూత్ అధ్యక్షు లు పెండ్యాల శ్రీకాంత్, భూక్య హరిలాల్ ,సైండ్ల తిరుపతి ,దూడపాక సతీష్ ,రేపాక సంతోష్, భార్గవ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి

- **బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం**
- **వివిధ విభాగాలకు సంబంధించి 109 దరఖాస్తుల స్వీకరణ**

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 4(జనంసాక్షి):** ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధి కారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అట్టి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిస్తూ వినతులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని అన్నారు ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.. ఇంజనీరింగ్22,హెల్త్ సానిటేషన్9,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 12,టౌన్ ప్లానింగ్52



,మంచినీటి సరఫరా7,హార్టికల్చర్1,ఎలక్ట్రికల్6 మొత్తంగా 109 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్ రాడేకర్ వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

- **అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవ్**




**ఆగస్టు 4(జనంసాక్షి):** ఆర్.ఎం.పి వైద్యుల సమీక్షా సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్..సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ సి డబ్ల్యూ సి మెంబర్స్ సంబంధిత వైద్య అధికారులతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు అర్హతకు మించి వైద్యం చేయడం అని



తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారుసిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి మెంబర్స్ పరికిపండ్ల అశోక్ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్ రాజు సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి నజీర్ అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పర్వతగిరి ఆగస్టు 4(జనంసాక్షి):** మండల కేంద్రంలో మృతుని తల్లి/ ఫిర్యాదురాలు ఇస్లావత్ హస్లీ, భర్త లుంబి, 60 సంవత్సరాలు, వ్యవసాయం, లంబాడ ఇస్లావత్ తండా తన కొడుకు మృతుడు ఇస్లావత్ వెంకన్న, 33 సంవత్సరాలు, లంబాడ ,వ్యవసాయము ఇస్లావత్ తండా తేదీ 3. 8 .2025 రోజు ఉదయం ఏడు గంటలకు ఇంటి నుండి దౌలత్ నగర్ కు తన వ్యవసాయ పనుల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తుండగా అకస్మాత్తుగా కండ్లు తిరిగి ధరంసోతు తండ బీటీ రోడ్డుపై పడిపోయినాడు అతనిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ 3. 8. 2025 రోజు రాత్రి 11:30 నిమిషాలకు చనిపోయినాడు అని మృతిని తల్లి ఫిర్యాదురాలు ఇచ్చిన దరఖాస్తు పై పర్వతగిరి పిఎస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ తెలిపారు



## జాతీయ సెమినార్‌లో పాల్గొన్న న్యాయవాది కనకం రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 04 (జనంసాక్షి):** జాతీయ కాంగ్రెస్ (ఏఐసీసీ ) లీగల్ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ గురించి రాహుల్ గాంధీ ఆగస్టు 2వ తేదిన న్యూ ఢిల్లీలో నిర్వహించి సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నేషనల్ లీగల్ సెల్ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మనుసింగ్వి భారీఎత్తున తెలంగాణ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది. ఈ జాతీయ సెమినార్ కు టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్, స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ పాల్గొని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా కనకం రమేష్ మాట్లాడుతూ సదస్సు లో వార్షిక లీగల్ కాన్క్లేవ్ 2025,ఏఐసీసీ చట్ట, మానవ హక్కులు, ఆర్టీఐ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబ డిందని,ఈ కాన్క్లేవ్‌లో ప్రాధాన్యత కలిగిన రాజ్యాంగ అంశాలపై దృష్టి సారించబడిందని, ప్రజా స్వామ్య సంస్థ ల పరిరక్షణ, మానవ హక్కుల రక్షణ, సమాచార హక్కు అమలు బలోపేతం చేయడం, న్యాయవ్యవస్థ స్వతంత్రతను నిలుపుకోవడం, భారత రాజ్యాంగ విలు వలను పరిరక్షించడం అంశాల పై వక్తలు మాట్లాడడం జరిగిందని అన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

- **ఆలయంలో భక్తుల కోలాహలం**
- **స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**



**గణపురం,ఆగస్టు 04( జనంసాక్షి):** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణ మాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## టీఎంజెఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించిన

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**
- **ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**మరిపెడ ఆగస్టు 4 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, అబ్బాయి పాలెం, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కేంద్రంలోని ,ఆర్బి గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,షేక్ అప్జల్, పిఏసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ఆఫీసులో , తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం,రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు, తప్పెట్ల సైదులు ,చింత దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ కడియం కావ్యను కలిసిన

## న్యాయవాది మారపాక ప్రలక్ష్మణ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 04 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి మారపాక ప్రలక్ష్మణ్ సతీసమేతంగా సోమ వారం రోజున వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని ఢిల్లీలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను కలిసి రాజకీయ, లీగల్ సంబంధిం చి అనేక విషయాలపై చర్చించడం జరిగిందని ప్రముఖ న్యాయ వాది మారపాక ప్రలక్ష్మణ్ తెలిపారు.

## తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం

• డాక్టర్ రుబీనా



**భీమదేవరపల్లి:ఆగస్టు04(జనంసాక్షి):** తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతమని డాక్టర్ రుబీనా అన్నారు.తల్లి పాల వారోత్సవాల సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తల్లి పాల ప్రాముఖ్యత జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రాధాన్యం అవగాహన కార్యక్రమ ం కల్పించారు.అనంతరం ఇటీవల డెలివరీ అయిన తల్లులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి.ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా ప్రసవించి మ్నొదటి ఆరు నెలల శిశువుకు తల్లి పాలుచ్తిన తల్లులకు సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ రుబీ నా మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపు ముర్రుపాలను కచ్చితంగా పాటించాలి.బిడ్డకు రోగనిరోధక శక్తి పెంచుతాయి.తల్లి పాల మాత్రమే మ్నొదటి ఆరు నెలల్లో పిల్లలను ఆరోగ్యవంతులుగా చేస్తాయి.తల్లులకు పోషకాహార బెల్లం అన్నం,తీసుకోవాలిపోషకాహార లోపానికి,వ్యాధులు రాకుండా,మరణానికి గురికాకుండా,అధిక రక్షణ కల్పిస్తాయి.శిశువులు డయేరియా, ముక్కు,గొంతు, ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ వంటి అనారోగ్యాలకు దూరంగా ఉంటారు.తల్లి పాలు పట్టించకపోతే వచ్చే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా,సూపర్వైజర్ వాణి, నర్సింగ్ ఆఫీసర్ విమల,రాధిక, ఏఎన్ఎం స్వరూప ,ఆశ కార్యకర్తలు సునీత, కల్పన,పద్మ,భాగ్య, పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై,బెల్టులు అందించిన

### రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు



**కాళేశ్వరం , ఆగస్టు 04 ,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యాం ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు రామగుండము రామ్మూర్తి తను విద్యాబోధన చేసి పదవి విరమణ పొందిన పాఠశాలలో 10,000/- విలువైన టై, బెల్ట్ మరియు మొదటి తరగతి నుండి మూడవ తరగతి వరకు విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల చూచిరాత కాపీలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఉన్నత ఆశయాలను కలిగి ఉండి ఊరికి తాము చదివిన పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.ప్రత్యేకంగా క్రీడ పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని శాన్విని అభినందిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీస్సులు ఇవ్వడం జరిగింది.పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయు లు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్మూర్తికి కృజ్ఞతలు తెలియచేశారు.

## రైతుల పంట భూములకు నీళ్లు అందించాలి



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04 (జనంసాక్షి):** కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా రైతులకు నీళ్లు అందించాలని చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజరమేష్ డిమాండ్ చేశారు. చలో కన్నెపల్లి కార్యక్రమానికి పట్టణం నుండి బిఆర్ఎస్ శ్రేణులు సోమవా రం పెద్ద ఎత్తున బయల్దేరారు. ఈ సందర్భంగా డా.రాజరమేష్ మాట్లాడుతూ రైతాంగానికి నిరందించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లో మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఒక పిల్లర్ కుంగిపోతే ప్రాజెక్ట్ మొత్తం కూలిపో తుందని ప్రజలను అయోమయానికి గురి చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. పండించే పంటలకు నీరందక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, వారికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను బద్నాం చేయడం సరికాదన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ లో ఉన్న నీరు రైతులకు అందించాలని లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే రైతులతో కలిసి పంపి హౌస్‌లోని నీరును పంట పొలాల్లోకి వదులుతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు తమ తీరును మార్చుకోని రైతులకు న్యాయం చేయాలన్నారు. కన్నెపల్లికి వెళ్లిన వారిలో నాయకులు పోగుల మల్లయ్య, గడ్డం రాజు, రామిడి లక్ష్మీకాంత్, గాజుల చంద్రకిరణ్, దినేష్, సంతోష్, ఖలీం, మణి, శివ, సతీష్, దేవి, శ్రీకాంత్ ఉన్నారు.

## సామాజిక సేవకుడు అమ్మ అశోక్

## 51వ సారీ రక్తదానం



**శాయంపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటలో రక్తం అవసరం ఉందని ఫోన్ రాగా, అశోక్ వెంటనే స్పందించి రక్తదానం చేశా ను అని తెలిపారు. ఒకటి కాదు, రెండు కాదు,ఏకంగా 51వ సార్లు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు. శాయంపేట మండలంలోనిపెద్దకోడెపాక గ్రామానికి చెందిన అమ్మ అశోక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో 16సార్లుబ్లడ్ బ్యాంక్ ఎంజీఎం హాస్పిటల్ వరంగల్‌లో 9 సార్లు,మదర్ వాలంటరీ బ్లడ్ సెంటర్ 10 సార్లు,పరకాల సిహెచ్సి బ్లడ్ బ్యాంక్ లో 14సార్లు,జీవన్ బ్లడ్ బ్యాంకు హనుమ కొండలో 2సార్లు రక్తదానం చేసాడు, ఒక్కసారి రక్తదానం చెయ్యాలంటేనే ఆలోచించే ఈరోజుల్లో 51వ సార్లు రక్తదానం చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచా డు...అశోక్ ను పరకాల హాస్పిటల్ ఆర్ ఎం ఓ బాలకృష్ణ రమేష్ , కృష్ణ ప్రశాంత్ ప్రమీల, రమేష్ అభినందించడం జరిగింది.

## అమీనాబాద్‌లో తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సోమవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ఆవరణలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. చిన్నారులకు తల్లిపాలు చాలా అవసరమని తల్లిపాలలో వివిధ రకాల పోషక విలువలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాధిక, ఎంఎల్ హెచ్ పి యమున, ఏఎన్ఎం పుష్పలీల, ఉపాధ్యా యులు శైలజ, హఫీజ, అనూష, రాజు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సింధూర హాస్పిటల్ ప్రారంభోత్సవంలో

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 04 (జనంసాక్షి):** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో సింగాపురం సింధూర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్ధ న్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యు లు పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవ లందించాలని అన్నారు. పేద ప్రజలకు అందుబా టులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యుల కు సూచించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ అడ్మినిస్ట్రే టర్ దుగ్గినాల ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో అన్ని విధాల వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ఆస్పత్రిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. రెండు నెలల పాటు ఉచిత ఓపి చూడబడనని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలనికోరారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సింగపురం సింధూర, డాక్టర్ సుధాకర్, డాక్టర్ దామోదర చారి, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ హేమ వర్షిని, డాక్టర్ శ్రీప్రియా, నాయకులు సింగపురం జగన్, ఇల్లందుల సుదర్శన్, బూర్ల విష్ణు, ప్రభాకర్, శరత్, రమేష్, శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్



**కాళేశ్వరం , ఆగస్టు 04(జనంసాక్షి):** సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్యశాఖ సమస్త సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్యారోగ్య శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి వైద్యులకు సూచిం చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయన సుడిగాలి పర్యట న చేశారు. జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రిని, మహాదేవపూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను, ఐ సి టి సి కేంద్రంను, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొప్పారం సబ్ సెంటర్ లను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి, ఐపీ కేసుల సంఖ్య ఎంత ఉందని, ఎలాంటి వ్యాధి బారిన పడిన ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మహాదేవపూర్ ఐసిటిసి ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ను, హెచ్ఐవి బాధితులకు అందుతున్న ఏ ఆర్ టీ మందులు మొదలగు వివరాల ను ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి లోని ఇన్ పేషెంట్ వార్డును తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను, కేస్ షీట్లను తెప్పించుకొని రోగులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్యశా ఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఇంచార్జీ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మహాదేవపూర్ హాస్పిటల్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ ఎన్ విద్యావతి, ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డ్యూటీ డాక్టర్ సుకన్య, ములుగు దిశా సిపిఎం జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్లు వినయ్ కుమారి, బాలమణి, ఎల్ టి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## హాస్టల్స్‌ను సందర్శించిన శాయంపేట పోలీసులు



**శాయంపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** శాయంపేట మండలంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే కస్తూర్బా గాంధీ హాస్టల్‌లను శాయంపేట సీఐ పి. రంజిత్ రావు ఎస్సై జె. పరమేశ్వర్ తమ సిబ్బందితో కలిసి సందర్శిం చి పిల్లలకు పెడుతున్న ఆహారం పరిసలరాల పరిశుభ్రతలను పరిశీలించి నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**గంగారం ఆగస్టు 4 (జనంసాక్షి):** గంగారం మండల కేంద్రంలో తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగస్టు నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం గూర్చి చర్చించుకోవడం జరిగింది. ఆగస్టు తొమ్మిది శనివారం రోజున అన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది కాబట్టి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, దొర పటేల్, యువత, పైసా కమిటీ సభ్యులు, మండలంలోని ఉపాద్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్, బాజా పా, న్యూ డెమోక్రసి, ప్రజపందా పార్టీల నాయకులు పాల్గొని జయప్ర దం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, గంగారం మండల అధ్యక్షుడు పెనుక వెంకన్న, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకుడు ముడిగా రామచంద ర్, ఏఈడబ్లుసి ఈ గంగారం మండల అధ్యక్షుడు చించ శ్రీనివాస్, సువర్న పాక పాపారావు, చుంచ మహేందర్, ఇర్ప సూరయ్య, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 04 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం స్టేషన్ఘన్పూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మల్కాపూర్ నుండి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లెకి వెళ్లే రోడ్ను బిటి రోడ్గా నిర్మాణం చేయుటకు సర్వే చేసి ఎస్టిమేట్స్ తయారు చేయడానికి విచ్చేసిన ఐటిడి ఏ ఇంజినీర్ అధికారులను మల్కాపూర్ కాంగ్రెస్ నాయకులు కలిసి రోడ్పై పలు బ్రిడ్జిల నిర్మాణాలు చేయాలనీ కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తూ గ్రామాలకు రోడ్లు మంజూరు చేస్తూ, విద్యా, వైద్య సదుపాయాలు కనిపిస్తూ, రైతులకు సాగునీరు అందిస్తూ,ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే లా కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న కడి యం శ్రీహరికి కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి , గుర్రాల వెంకట్ రెడ్డి ,పశుల వెంకటేష్ , దామెర లింగస్వామి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**నర్సంపేట ఆగస్టు 4 (జనంసాక్షి):** నర్సంపేట మండలం లోని రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ అధ్యక్షతన సోమవారంరూరల్ గ్రామాల మీటింగ్ నిర్వహించడం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు. బానోతు రాము. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు. మండల పార్టీ ఉపాధ్యక్షులు బొజ్జ ఐలయ్య దౌడు భాస్కర్. కార్యదర్శులు పోలేపాక బిక్షపతి ఎర్నం మోహన్ శివ నర్సంపేట మండల అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు



**పర్వతగిరి ఆగస్టు 04(జనంసాక్షి):** మండలంలోని దేవీలాల్ తండా(గోలిగాని తండా) అంగన్‌వాడీ కేంద్రం పిల్లలను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. పౌష్టికాహార లోపం మరియు ఆరోగ్య సమస్యల కోసం ముందస్తుగా వైద్య పరీక్షలు సూపర్వైజర్ నీరజ మరియు అంగన్వాడీ టీచర్ సుమిత్ర సారధ్యంలో నిర్వహించారు.. పర్వతగిరి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు, మహిళలకు, గర్భిణులకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పుట్టుకతో అనారోగ్య సమస్యలుంటే పిహెచ్‌కి తీసుకు వస్తే ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని డాక్టర్ ఉదయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుమిత్ర అరుణాదేవి, మంజు, భార్గవి ఏఎన్ఎం హేమలతలతోపాటు పాల్గొన్నారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** నేడు మంగళవారం, రేపు బుధవారం రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగా నంద్ లు సోమవారం తెలిపారు. పాపయ్యపేట గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో లింగగిరి ఫీడర్ 33 కెవి విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా మంగళ, బుధ వారాలు రెండు రోజులపాటు మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. పాపయ్య పేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## జయశంకర్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు



**భూపాలపల్లి, ఆగస్ట్ 4 (జనంసాక్షి):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఈ నెలా 6 తేదీ నా ఉత్సవాలు నిర్వహించడం కొరకు భూపాల్ పల్లి లోని జయశంకర్ సార్ విగ్రహం దగ్గర క్లీనింగ్ పనులను జయంతి ఏర్పాట్లను సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి అధికారులు ఏజీఎం (సివిల్) రవికుమార్ , డిజిఎం (ఏరియా వర్క్ షాప్) అరుణ్ ప్రసాద్ , పర్సనల్ మేనేజర్ మారుతి , సివిల్ అధికారులు బాలరాజు , అశోక్ రెడ్డి , ఇతర సిబ్బంది జయశంకర్ సార్ విగ్రహం దగ్గర చేయవలసిన క్లీనింగ్ పనులు, లైటింగ్ ఏర్పాటులగురించి పర్యవేక్షించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో

### అలుపెరుగని సంఘం పిఆర్టీయూ

- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్‌రెడ్డి



**మరిపెడ ఆగస్టు 4(జనంసాక్షి):** పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక మవరం అని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అలుపెరుగని కృషి చేస్తున్న సంఘం అని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు. పిఆర్టీయూ సభ్యత్వ నమోదు పక్షోత్సవాలలో భాగంగా మరిపెడ, గుండెపుడి తానంచర్ల, బరహాన్ పురం తాళ్ళఊకల్,గిరిపురం,బావోజిగూడెం,రాంపురం పాఠశాలలో సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యా య బదులు పదోన్నతుల విషయంలో చేసిన సంఘం పిఆర్టీయూ సంఘం అని అన్నారు. యాదగిరి, శ్రీను,క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**టేకుమట్ల ఆగస్టు 04 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మారుతి ఫ్యాషన్స్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురిఅయ్యి సర్వం కోల్పోగా, మారుతి ఫ్యాషన్స్ యాజమని గడదాసి శ్రీనివాస్ కుటుంబానికి మేము ఉన్నాం అంటూ టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన వర్తకవాణిజ్య సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సుమారు 150000/- ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవత్వం అన్ని కోల్పోయినాను అని బాధ పడకుండా, కృంగి పోకుండా ఉండాలని భవిష్యత్తులో ఏవిధమైన సహాయం కావాలన్న అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, రేణుకుంట్ల శ్రీధర్, కొయ్యల చిరంజీవి,అంబాల పైడి, తోట మహేందర్, వడ్లుల. మహేందర్,మందల రాజేందర్ రెడ్డి, ఎంబాడి రాజేందర్, పాలకుర్తి శివ, కౌడగాని మహేందర్,బొల్లు సరోత్తం రెడ్డి, మేకల సదయ్య,కటకం విజయ్,ఆకోజు వేణు,తోట గట్టయ్య,అంబాల రమేష్ కటుకోజుల అశోక్,శ్రీధర్, మంచాల రాజు,రామ్ రాంచందర్, మేకల అశోక్, వైనాల రవీందర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో తల్లిపాల వారోత్సవాలు



**పర్వతగిరి ఆగస్టు 04 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఉన్న అన్నిఅంగన్వాడీ కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడిఎస్ సూపర్ వైజర్ నీరజ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా సూపర్వైజర్ నీరజ మాట్లాడుతూ ..తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అని ఆమె చెప్పారు. అంగన్వాడి టీచర్ సుమిత్ర మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముక్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుమిత్ర అరుణాదేవి మంజు భార్గవి మరియు అంగన్‌వాడీ కార్యకర్తులు ,ఏఎన్ఎంలు హేమలత ,ఆశా కార్యకర్తులు రమ,తల్లులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




**మనపెడ ఆగస్టు 4 (జనంసాక్షి):** టిడబ్ల్యూజే ఏ ద్వితీయ మహబూబాద్ జిల్లా మహాసభ కరపత్రాన్ని మరిపెడ తహసిల్దార్ కృష్ణవేణి ఆవిష్కరించారు అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలిగితే జర్నలిజం అని జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి చేరవేసే దాంట్లో జర్నలిస్టుల పాత్ర కీలక మైందిన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కుమార్, మరిపెడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బానోతు ప్రవీణ్ నాయక్, బోడ శ్రీను నాయక్ గుగులోతు రాజు నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ పంపిణీ చేశారు. సోమవారం కరిమిల్ల అర్జున్ రావు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సూరయ్య, అనిల్ పాల్గొన్నారు.

## మహిళా రైతులు సద్వినియోగం చేసుకోండి

- **50% రాయితీతో**
- **మండల వ్యవసాయ అధికారి అనూష**

**మహా ముత్తారం ఆగస్టు 4 (జనంసాక్షి):** మహిళ రైతులు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు భూమి ఉండి అవసరం ఉంటే సద్వినియోగ పర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి,అనూష తెలిపారు. సోమవారంవ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్)లో భాగంగా మహిళారైతులకు2025-26మహాముతారం మండలానికి50% రాయితీతోమొత్తం 130,పనిముట్లు కేటాయించడం జరిగింది,బ్యాటరీ స్ప్రేయర్స్ -90,పవర్ ఆపరేటర్స్ స్ప్రేయర్స్ 22కల్టివేటర్/ కేజీ వీల్స్/డిస్క్ హార్రో -7,రోటవేటర్స్ -5,విత్తనం మరియు ఎరువులు వేసే మెషిన్ - 1,బ్రష్ కట్టర్- 1,పవర్ టిల్లర్ - 1,పవర్ వీడర్ -1, వరి గడ్డి కట్టే మెషిన్ - 2 భూమి కలిగిన మహిళా రైతులు అప్లికేషన్ ఫామ్ తోఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ట్రాక్టర్ కి సంబంధించిన వస్తువు కొనుగోలుకు ట్రాక్టర్ ఆర్సి డీటెయిల్స్పాస్పోర్ట్ సైజ్ ఫోటో సంబంధిత పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 4(జనంసాక్షి):** నేడు మంగళవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. ఉమాశంకర్ లు కోరారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ విద్యారంగ పెండింగ్ సమస్యల పై నేడు మంగళవారం రోజున ఉపాధ్యాయ సంఘాల పోరాట రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు దశల వారి పోరాటంలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ హనుమకొండ దగ్గర యుపిఎస్ సి వరంగల్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉదయం 10గంల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు.కావున ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## అక్రమ మట్టి తరలింపుపై విచారణ

### చేపట్టిన రెవెన్యూ అధికారులు

- **కెనాల్ సైడ్ వాళ్లకు తీసిన మట్టిని పూడ్చాలని ఆదేశించిన తహసిల్దార్**

**భీమిని జూలై 4 (జనంసాక్షి):** భీమినీ మండలంలోని రాంపూర్ రైతు వేదిక ప్రక్కన రాంపూర్ ప్రాజెక్ట్ కుడి కాలువ సైడ్ మట్టిని అక్రమంగా తరలిస్తున్న విషయం పే మట్టి మాఫియా అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న విషయం పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశం మట్టి తీసిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించడం తో పాటు అనుమతి లేకుండా మట్టి తవ్వడం నేరమవుతుందని ప్రభుత్వమ్ అధీనంలో ఉన్న. కేనెల్ సైడ్ నుంచి మట్టి తీయడం వల్ల కెనాల్ సైడ్ మట్టి వర్షాలకు కూలిపోయే అవకాశాలున్నాయని పనులు నిలిపి వేయాలని ఆదేశించడం జరిగిందని అనుమతి లేకుండా మట్టి తవ్వవద్దని సదరు వ్యక్తికి సూచించడం జరిగిందని తెలిపారు.మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం ఐతే చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగిందన్నారు నీకు ఏమైనా సమస్యలుంటే కంపెన్జేషన్ రాలేదని అంటున్నావు కాబట్టి ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలని ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లెల చేయకూడదని సూచించినట్లు తెలిపారు. నీటిపారుదల శాఖ (పీడబ్ల్యూడీ) అధికారులు పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించక పోవడం లోని ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది

## కన్నెపల్లి పంపులను ఆన్‌చేసి రైతులకు నీరు అందించండి

- **మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్**
- **నిండు కుండల తలపిస్తున్న గోదావరి నీరు సముద్రంలో కలుస్తున్నాయి**
- **మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్**



**మహదేవపూర్: కాళేశ్వరం ఆగస్టు 4 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి మంత్రులు మాజీ శాసనసభ్యులు శాసనస మండలి సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తో కలిసి సోమవారం రోజున కాలేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ ను సందర్శించడాకి రావడం జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్దకు రావడంతోనే పోలీసులు అడ్డుకున్నారు. ఈసందర్భముగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేసి రైతులకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున టిఆర్ఎస్ పార్టీకి సంబంధించినటువంటి పూర్వ జిల్లా నాయకులందరూ కలిసికట్టుగా కన్నెపల్లి పంప్ హౌస్ వద్దకు రావడం జరిగింది అని కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్న కన్నెపిల్లను ఆన్ చేయడానికి ఇబ్బంది ఏంటని టెక్నికల్ గా ఈ రకమైన ఇబ్బందులు లేకుంటే కన్నెపిల్ల పంపులు ఎందుకు ఓపెన్ ఓపెన్ చేస్తే లేదని నీళ్లను పంపియడం ద్వారా మీకు అభ్యంతరమేంటిదో చెప్పాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేము అడుగుతున్నాం ఎందుకు నీళ్లను మోటర్ల ద్వారా విడుదల చేస్తే లేరని నీళ్లను ఆన్ చేయడంలో మీకు అభ్యంతరం ఏంటో చెప్పాలని కొప్పుల ఈశ్వర్ అన్నారు. లక్ష నలభై వేల క్యూసెక్కుల నీళ్లను వృధాగా సముద్రంలో కలుస్తున్నవి పంపులను ఎందుకు ఆన్ చేస్తే లేరా ని ఆన్ చేయడంలో అభ్యంతరం ఏంటో ఇరిగేషన్ మంత్రి ఉత్తరం కుమార్ రెడ్డి. చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఎస్సారెస్పీలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉండాల్సింది. 36 టిఎంసిలు ఉన్నాయి . మిడ్ మానేర్ ప్రాజెక్టులు 27 డిఎంసిలు ఉండాల్సింది 7 డ్యూటీఎంసీలు ఉన్నాయి. కరీంనగర్ ఎల్ఎండిలో 24 టీమ్స్ లోని ఉండాల్సింది 6 టీఎంసీలు ఉన్నాయి ఎల్లంపల్లిలో 20 టీఎంసీలు ఉండాల్సింది ఆరు టీఎంసీలు నీళ్లు ఉన్నాయి. కాలేశ్వరం ప్రాజెక్ట్ లు నీరు నిల్వ ఉండడంతో మా కెసిఆర్ ఆలోచనతో రైతులకు నీరు అందించాలని ఉద్దేశంతో కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని. మేడిగడ్డ బ్యారేజీలో 21 పిల్లర్ కుంగిపోతే ఎల్ఎన్టి కంపెనీ వారు పది సంవత్సరాలు ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ చేస్తామని చెప్పినా గానీ దాన్ని పక్కకు పెట్టి కెసిఆర్ ను బదనాం చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకుందని మేడిగడ్డ ప్రాజెక్టులు ఇంత నీరు నిల్వ ఉన్న మోటర్లు ఎందుకు ఆన్ చేయడం లేదని లక్షలకు నీరు సముద్రంలో కలుస్తున్నదని కొప్పుల ఈశ్వర్ అన్నారు. అనంతరం మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు కొప్పుల ఈశ్వర్ ఆలోచనతో కన్నెపల్లి (లక్ష్మి )పంప్ హౌస్ కు రావడం జరిగిందని. కన్నెపల్లి పంపులను ఎత్తిపోసి ఎల్ఎండి కాకతీయ కెనాల్ కరీంనగర్ తూర్పు జిల్లా వరంగల్ నల్గొండ జిల్లాలకు బ్రహ్మాండంగా నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి. ఇరిగేషన్ శాఖ మంత్రి.ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఉన్నటువంటి రైతంగానికి వరి నాట్లు వేసుకోవడానికి భయప డుతున్నారని. నాట్లు వేయాలంటే వరి నారు ఇప్పటికే ముదిరి పోయిందని. ఈ భారములో రెండు మూడు వర్షాలు పడడం వల్ల కొంతమంది రైతులు ధైర్యంగా వరినట్లు వేయడం జరిగిందని. దురదృష్టవ షాతు ఈఆగస్టు మాసంలో ఒక్క వర్షం కూడా పడలేదని కుంటలకు చెరువు లకు నీళ్లు రాలేదని ఆగస్టు మాసంలో వర్షాలు బీభత్సంగాపడి చెరువుల్లో కుంటల్లో నీరు నిండి ఉండేదని కానీ ఇప్పటివరకు నీళ్లు లేవని మత్తడులు పారలేదని. ఇక్కడ నిండు గోదావరి లాగా ప్రణీత తలపిస్తుందని లక్ష్మి పంప్ హౌస్ దగ్గర మేడిగడ్డ దగ్గర చూస్తే లక్ష నలభై వేల క్యూసెక్కుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు 85 గేట్లు ఎత్తి నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది. సముద్రం పాలు చేయకుండా తెలంగాణ రైతుల శశ్యామలం కోసం కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఆన్ చేసి రైతులకునీళ్లు అందియ్యాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణ. పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రావు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టే మధుకర్. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. మాజీ ఎమ్మెల్యేలు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురి చేరిక

- **కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల**



**చెన్నారావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** మండలంలోని పుల్లయ్య బోడు తండ గ్రామంలోని లింగ్యా తండాకి చెందిన యువ నాయకుడు భూక్యా నరేష్ తోపాటు 10మంది పెద్దలు, యువకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో బిజెపి పార్టీయే ప్రత్యామ్నాయమని గ్రహించి పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిథులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, పాల్తీయ శశీందర్, మరాటి ఉప్పలయ్య, బానోత్ నరేష్ పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

- **మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**
- **సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్**



**తొర్రూరు, ఆగస్టు 4 (జనంసాక్షి):** బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారులి.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్ కుమార దీపక్





**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు .హాజీపూర్ మండలం గుడిపేట, ఆర్ ఆర్ కాలనీవాసులు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పునరావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. హాజీపూర్ మండలం సబ్బెపెల్లి గ్రామానికి చెందిన గెడ మారు, తన కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల తమ భూమిలో తాతల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు కొందరు తమను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ లోని 2వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్దిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్దిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు. విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణంలోని కుమ్మరిబొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసాబేగం తనకు రావలసిన వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం సికినం గ్రామానికి చెందిన గాదె పోశక్క తనకు గల భూమి పట్టా పాస్ పుస్తకంలో తక్కువ విస్తీర్ణం నమోదు అయిందని, మిగిలిన భూమి వేరే వారి పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం షెట్పల్లి గ్రామానికి చెందిన చింతల అర్జయ్య గ్రామ శివారులో తనకు గల భూమిలో కొందరు దౌర్జన్యంగా చొరబడి భూమిని దున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన కొరివి కత్తెరసాల తాను మరో ఇద్దరితో కలిసి భూమి కొనుగోలు చేశానని, వారిలో ఒకరు చనిపోవడంతో మొత్తం భూమిని తమకు తెలియకుండా విక్రయించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఆత్మహత్యాయత్నం చేసుకున్న

# వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**చెన్నారావుపేట, ఆగస్టు 4(జనంసాక్షి):** పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య (48) గత కొద్ది సంవత్సరాలుగా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 2వ తేదీన శనివారం సాయంత్రం బాగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. తాగిన మైకంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు.కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజిఎంకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు పిట్టల అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష - డాక్టర్ ప్రత్యూష



**గంగారం ఆగస్టు 4 (జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గంగారం మండల పరిదిలో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవటం జరిగింది. వేడుకలో భగంగా తల్లిపాల విశోష్టతను దాని వల్ల కలుగు ప్రయోజనాలను వివరించటం జరిగింది. తల్లిపాలను ఇవ్వటం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా మరియు తల్లి బిడ్డ బందం కూడా బలపడుతుంది బిడ్డకు తల్లి ఇచ్చే మొదటి ముర్రుపాలు మొదటి వ్యాక్సిన్ గా రోగనిరోధక శక్తి పెరుగుతుంది, బిడ్డ తెలివిగా ఎడగటానికి ఉపయోగపడుతుంది , ముఖ్యంగా పాలు ఇచ్చు టెక్నిక్ మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేయటం జరిగింది.ప్రోగ్రామ్ లో అంగన్వాడీ టీచర్లు,పలుగొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి):** హనుమాన్ ఆలయ నిర్మాణ పనులను నక్కల గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణ దాత బోడ బద్దు నాయక్ ప్రారంభించారు. సోమవారం మండలంలోని 16 చింతల తండా గ్రామంలోని నక్కలగుట్ట నరసింహస్వామి దేవాలయం ముందున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, ఆలయ పూజారి శ్రీనివాస్, వెంకటాద్రి, సుమన్, పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**నిర్మల్ రూరల్,ఆగస్టు4(జనంసాక్షి):** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాలనీ సోమవారం భక్తులతో కిటకిటలాడాయి.జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన కదిలి పాప హరేశ్వర ఆలయం,మామడ మండలంలోని బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు గండి రామన్న క్షేత్రంలో గల శివాలయం,మల్లన్న గుట్ట హరిహర క్షేత్రం,నగరేశ్వర్ వాడ శివాలయం ,వెంకటాద్రి పేట ఓంకారేశ్వర ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అదేవిధంగా సాయంత్రం ప్రదోషకాల సమయంలో పలు శివాలయాల్లో భక్తులు అభిషేకాలు నిర్వహించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులయ్యారు.గండి రామన్న క్షేత్రంలోని శివాలయంలో సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శివలింగానికి అభిషేకం నిర్వహించారు.ఆయా ఆలయాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# గోడ కూలి కార్మికుడు మృతి

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4(జనంసాక్షి):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ లో ఓ భవనం మరమ్మత్తు లో భాగంగా నిర్మాణ పనులు కొనసాగిస్తుండగా గోడ కూలి కార్మికుడు మృతి చెందారు. కొమురం భీం జిల్లా బెజ్జూరు మండలానికి చెందిన లచ్చయ్య అనే కార్మికుడు భవన మరమ్మత్తు పనులు చేస్తుండగా గోడ కూలి మృతి చెందినట్లు సమాచారం . పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి



**నెరడిగొండ ఆగస్టు4(జనంసాక్షి):** ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడిస్తే మనసుకు ప్రశాంతత కలుగుతుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.సోమవారం రోజున మండలంలోని సుర్దాపూ ర్ గ్రామంలో మథుర సమాజ్ నాయక్ బాసన్ దాస్ ఇంటి వద్ద జరిగిన గురు సాహెబ్ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేం దర్ పాల్గొన్నారు.ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో బోథ్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ సీనియర్ నాయకులు సాబ్లే కైలాష్, సాబ్లే అందు సింగ్ కిషన్ సింగ్, మాజీ ఎంపీటీసీ మహేందర్, యండి సద్దాం మౌలానా బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం పట్ల హర్షం

**ఖానాపూర్ ఆగస్టు 04 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనహిత పాదయాత్ర విజయవంతం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చి విజయ వంతం చేయడం అభినందనీ యమన్నారు . అలాగే స్వచ్ఛందంగా పాద యాత్ర లో పాల్గొని విజయవంతం చేసి పార్టీ బలాన్ని నిరూపించిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలోని వాణిజ్య వ్యాపారులు సైతం తమ వంతు సహకారం అందించి పాదయాత్రకు సహకరి ంచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి సంతాపం



**కాసిపేట ఆగస్టు 4( జనంసాక్షి):** మందమరి ఏరియా కే కే 5 గనిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు శ్రావణ్ కుమార్ కు కాసిపేట 1వ గనిలో కార్మికులు సంతాపం తెలిపారు. కార్మికుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రక్షణతో కూడిన పనిచేయాలని సూచించినారు .ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి. దాగం మల్లేష్, గని సేఫ్టీ ఆఫీసర్ నిఖిల్ అయ్యర్ , డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు, బ్రాంచి ఆఫీస్ బేరర్ నాగేశ్వరరావు , గని. ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ ,వెల్ఫేర్ ఆఫీసు వర్క్ ఇన్స్పెక్టర్ జే రంజిత్ కుమార్ పాల్గొన్నారు.